జేఈఈ మెయిన్స్-2025లో షైన్ ప్రభంజనం

పీ శ్రీమహేశ్, జీ వికాస్, సీహెచ్ శ్రీతన్

హనుమకొండ, ఏప్రిల్ 19: జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో 98.67 పర్సెంటేజీ సాధించడంతోపాటు కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు వచ్చాయని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, పీ రాజేంద్రకుమార్, మూగుల రమేశ్ సంయుక్తంగా తెలిపారు. మంగళవారం విడుదల చేసిన జేఈఈ ఫలితాల్లో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులను సైతం ఆణిముత్యాలుగా తయారు చేశామని తెలిపారు. జాతీయ స్థాయిలో పర్సెంటేజీ సాధించిన పీ శ్రీమహేష్ (98.67), జీ వికాస్ (98.59), సీహెచ్ శ్రీతన్ (96.04)ను అభినందించారు. మరో 29 మంది విద్యార్థులు 90 శాతం పర్సంటేజీకి పైగా ఫలితాలు సాధించారని చైర్మన్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడంతో ఈ విజయాలు సాధించారన్నారు. కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐఐటి కో ఆర్డినేటర్ రమేశ్ యాదవ్, కళాశాలల ప్రిన్సిపాళ్లు మారబోయిన రాజు గౌడ్, శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

విజయకేతనం చూపిస్తున్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

జేఈఈ ఫలితాల్లో రెజోనెన్స్ విజయకేతనం

హనుమకొండ, ఏప్రిల్ 19 : జాతీయ స్థాయి పోటీ పరీక్ష జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రెజోనెన్స్ వరంగల్ బ్రాంచ్ అద్భుత విజయాలను నమోదు చేసి, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సంబర్‌వన్ జేఈఈ కోచింగ్ కళాశాలగా నిలిచిందని విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి అన్నారు. ఈసారి 11 మంది విద్యార్థులు 99పైగా పర్సంటేజీ సాధించగా, 64 మంది విద్యార్థులు 95పైగా, 161 మంది విద్యార్థులు 90 పైన పర్సంటేజీ సాధించారన్నారు. జాతీయ స్థాయిలో ఏఐఆర్ 13, 236, 306, 949, 988 ర్యాంకులను కైవశం చేసుకున్నారని తెలిపారు. ఇకపై కూడా జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో వరంగల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో విజయం సాధించాలని, ప్రపంచ స్థాయి విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఏ నంది (100 పర్సంటేజీ), ఎం చరణ్ తేజ (99.89), సీహెచ్ సాయిదత్తు (99.77), బీ శ్రీహర్ష (99.69), బీ వెంకట్ జశ్వంత్ (99.66), జీ అనిరుధ్ (99.64), ఎండీ రహమాన్ (99.58), కే శిత్తిజ్ (99.56), వీ సాయికౌశిక్ (99.48), వీవీ ఫణి హర్షిత్ (99.26), వీ రాజశేఖర్ (99. 25 పర్సంటేజీ) సాధించారని తెలిపారు. రెజోనెన్స్ డైరెక్టర్లు లెక్కల మహేందర్‌రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సీఏవో లెక్కల రమ్యారెడ్డి, అకాడమిక్ డీన్ గోపాలరావు పాల్గొన్నారు.

ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 19: కొత్తవాడ వాసవీకాలనీలోని ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుంచి 31 వరకు సమ్మర్ క్యాంపు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షురాలు ఎన్.లావణ్య, సెక్రటరీ ఎం.రేణుక తెలిపారు. కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు మ్యూజిక్, యోగా, డ్రాయింగ్ క్లాసులు, కొత్తవాడలోని తోట మైదానంలో ఉదయం 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకు అవుట్ డోర్ గేమ్స్‌లో శిక్షణ ఇస్తారన్నారు. వివరాలకు 9849987805, 8897552958 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

టీచర్ ట్రైనింగ్ కోర్స్
jobs Apply Now!
★ గీజుబాయ్ వారి సమ్మర్ Pre-Primary Teacher Training Course(PPTTC) ప్లేవే మెథడ్, May 2 నుండి May 12 వరకు , 10 రోజుల శిక్షణ, ట్రైనింగ్‌కి హాజరై SETWIN Govt. సర్టిఫికెట్ & 100% ఉద్యోగ అవకాశం, 9989194693 HNK.
NTW-000

WANTED TEACHERS
★Wanted Male & Female Teachers for Nursery to 10th for all Subjects, Handsume Salary for Fluent English, V.P., PET, Warden, Cook, Watchman also Wanted Elohim School, Kommala. 7702026999, 9390112329.
NTW-000

TO-LET
★TO-LET For Office / Hostel / Commercial only KAVERI RESTAURENT BUILDING Ground floor &1st Floor beside SBI,Bheemaram Cont:9989928919.
NTW-17570

BRS T-SHIRTS
★వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే BRS సభకు మీ నాయకుడి & మీ ఫోటోతో ఉన్న T-SHIRTS మీరు కోరిన విధంగా ప్రింట్ చేసి ఇస్తాము. 7416385350.
NT-325302-All

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫ్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-000

PLOT FOR SALE
★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

PLOT FOR SALE
★ గేటెడ్ కమ్యూనిటి ప్లాట్లు మచ్చాపూర్ బస్టాండు ప్రక్కన అతి తక్కువ ధరలలో అమ్మకమునకు కలవు. టెక్స్‌టైల్ పార్కుకు 10 ని॥ల జర్నీ. సెల్: 7702026999, 9390112329
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నల్లబెల్లి: పోస్టర్లు ఆవిస్కరిస్తున్న పెద్ది స్వప్న, నాయకులు, నర్సంపేట: పట్టణంలోని 13వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ జిల్లా, పట్టణ నాయకులు

ఊరూవాడ ఉప్పెనలా కదలాలి

- రజతోత్సవ సభను సక్సెస్ చేయాలి
- జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న
- గ్రామగ్రామానా సన్నాహక సమావేశాలు
- సభకు తరలిరావాలని ఇంటింటా ప్రచారం

నల్లబెల్లి/నర్సంపేట, ఏప్రిల్ 19: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, అభిమానులు ఉప్పెనలా కదలి రావాలని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆమె ప్రచార వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నేతలంతా తమతమ గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలని కోరారు. అనంతరం ఎల్కతుర్తి సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా అన్ని మండలాల్లో కమిటీ నాయకులు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ సర్పంచ్ రాజారాం, నాయకులు క్యాతం శ్రీనివాస్, జన్ను జయరావు, శ్రీనివాస్, నవీన్, హరీశ్, నాగేశ్వర్‌రావు, ప్రభాకర్, రాజన్న పాల్గొన్నారు. అలాగే, నర్సంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. నర్సంపేట పట్టణంలోని 13వ, 14వ వార్డుల్లో పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, జిల్లా నాయకులు నల్లా మనోహర్‌రెడ్డి, మునిగాల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. అదేవిధంగా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి సభకు రావాలని కోరారు. అనంతరం బహిరంగ సభ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్, బండి రమేశ్, వాసం సాంబయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేట, నాగుల్లపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, మండల మాజీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. అనంతరం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట/నెక్కొండ/ఖానాపురం/గీసుగొండ/దుగ్గొండి: ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న కోరారు. చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్, పత్తినాయక్‌తండా, బాపూనగర్, శంకరాంతండా, కందిగడ్డతండా, లింగగిరిలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు పత్తినాయక్, కంది కృష్ణచైతన్య రెడ్డి, మురహరి రవి, అనుముల కుమారస్వామి, భూక్యా శ్రీనివాస్, మురళీనాయక్ పాల్గొన్నారు. నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి, మడిపెల్లి, పెద్దకోర్పోలు, సూరిపల్లి, నాగారంలో జరిగిన సమావేశాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, నాయకులు సారంగపాణి, సత్యనారాయణరెడ్డి, భద్రయ్య, సురేశ్‌గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఖానాపురం మండలం బుధరావుపేటలో జరిగిన సమావేశానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకట నర్సయ్య హాజరై నాయకులకు సూచనలు చేశారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు యాకూబ్‌పాషా, కాస ప్రవీణ్‌కుమార్, మౌలానా, సుభాన్ బీ, నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు. గీసుగొండ మండలంలోని ఎలుకుర్తిలో మాజీ సర్పంచ్ పూండ్రు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, అభిమానులు, రైతు సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నేతలు తరలిరావాలని కోరారు. దుగ్గొండి మండలం గిర్నిబావి, వెంకటపురం, మందపల్లి, పిజితండా, రేఖంపల్లి, మహ్మదాపురం, శివాజీనగర్‌లో క్లస్టర్ ఇన్‌చార్జి కే శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి సూచనలు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మొగిలి, మాజీ ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట డిపో జేఏసీ నూతన కార్యవర్గం

రంగయ్య, వేణు

నర్సంపేట, ఏప్రిల్ 19: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన వివిధ యూనియన్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట డిపో జేఏసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) డిపో అధ్యక్షుడు కొలిశెట్టి రంగయ్యను డిపో జేఏసీ నూతన చైర్మన్‌గా, డిపో సెక్రటరీ గొలనకొండ వేణును వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కన్వీనర్లుగా ఎంకే స్వామి(టీఎంయూ), పీసీ పాలన్(ఈయూ), బూర ప్రవీణ్‌కుమార్, కందికొండ మోహన్, బొడిగె రాజు, ఎండీ జానీపాషా, మంద రాజు, నామాల అశోక్‌కుమార్, డ్యాగల వెంకట్రాంనర్సయ్య, ఎన్ రాజాలు ఎన్నికయ్యారు.

పోక్సో కేసు నిందితుడి అరెస్ట్

వరంగల్‌చౌరస్తా, ఏప్రిల్ 19: పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న లల్లూ రంజాన్(33)ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎంఏ షుకుర్ శనివారం రాత్రి తెలిపారు. ఈ నెల 16న రాత్రి సమయంలో మూడేళ్ల బాలికపై లైంగిక దాడికి యత్నించిన లల్లూ రంజాన్‌ను స్థానికులు చితకబాదడంతో పారిపోయాడు. ఈ మేరకు నిందితుడిని పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

డివిజన్లలో సమస్యలు పరిష్కరించాలి

వరంగల్, ఏప్రిల్ 19: గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా నాయకుడు ఉప్పలయ్య డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయం ఎదుట పశ్చిమ శాఖ కార్యదర్శి వాంకుడోత్ వీరన్న ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పేదలకు పంచాలన్నారు.

స్కూటర్ స్టాండ్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

ఖిలావరంగల్, ఏప్రిల్ 19: నర్సంపేట బస్టాండ్‌లో నిబంధనలు పాటించని శ్రీలక్ష్మీగణపతి స్కూటర్ స్టాండ్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఏబీఎస్ఎఫ్ నాయకులు శనివారం కలెక్టర్ సత్యశారదను కలిసి వినతిపత్రం అందజేశారు. స్టాండ్‌కు ఒక వైపు మాత్రమే దారి ఉండగా, దాన్ని మూడు వైపులా చేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నాడని ఆరోపించారు. బస్టాండ్‌లోని క్యాంటీన్ నుంచి వాహన పార్కింగ్‌కు వెళ్లేందుకు గోడను ధ్వంసం చేసి తన ఇస్టారాజ్యంగా దారి ఏర్పాటు చేశాడని తెలిపారు. తన అనాలోచిత విధానాల వల్ల బస్టాండ్ ప్రాంగణంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్, నాయకులు, మంద రాజు, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్, వడ్డె కుమార్ పాల్గొన్నారు.

రోడ్లపై మక్కలు ఆరబోయొద్దు: ఎస్సై

సంగెం, ఏప్రిల్ 19: రోడ్లపై మక్కలను ఆరబోయొద్దని ఎస్సై ఎల్.నరేశ్ రైతులను కోరారు. రహదారుల వెంట మక్కలను ఆరబోయడం వల్ల జరిగే ప్రమాదాలపై శనివారం ఆయన రైతులకు అవగాహన కల్పించారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

వర్ధన్నపేట, ఏప్రిల్ 19: అగ్ని ప్రమాదాలపై ప్రజలు, వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట అగ్నిమాపక కేంద్రం అధికారి సీహెచ్ జయపాల్‌రెడ్డి సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వర్ధన్నపేట సినిమా థియేటర్‌లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలు ఆర్పే విధానాన్ని వివరించారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన మరో లారీ

వర్ధన్నపేట, ఏప్రిల్ 19: ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన ఘటన శనివారం మండలంలోని ఇల్లంద సమీపంలో జాతీయ రహదారిపై జరిగింది. ఇల్లంద వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో జాతీయ రహదారిపై యంత్రంలో సమస్య రావడంతో లారీని రహదారి పక్కన డ్రైవర్ ఆపాడు. ఈ క్రమంలోనే వరంగల్ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న మరో లారీ వెనుక భాగంలో బలంగా ఢీకొట్టింది. దీంతో వెనుక లారీ క్యాబిన్‌లో డ్రైవర్ ఇరుక్కుపోయి గాయపడ్డాడు. స్థానికులు డ్రైవర్‌ను బయటకు తీసి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

బైక్ ఢీకొని వృద్ధుడికి గాయాలు

ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వృద్ధుడు గాయపడిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ సమీపంలో కంజర్ల శంకరయ్య(65) నడుచుకుంటూ వెళ్తున్నాడు. వెనుక నుంచి వచ్చిన బైక్ బలంగా ఢీకొట్టింది. దీంతో శంకరయ్యకు గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

పర్వతగిరి, ఏప్రిల్ 19: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన కొంకపాకలో జరిగింది. ఎస్సై బోగం ప్రవీణ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బొక్కల దేవేందర్(30) కడుపునొప్పి భరించలేక ఈ నెల 17న క్రిమిసంహారక మందు తాగాడు. అతడి భార్య రజిత గమనించి అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించింది. చికిత్స పొందుతూ శనివారం దేవేందర్ మృతి చెందాడు. రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన

పాల్గొన్న మానుకోట ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే దొంతి, కలెక్టర్ సత్యశారద

సమావేశంలో మాట్లాడుతూన్న కలెక్టర్ సత్యశారద

దుగ్గొండి, ఏప్రిల్ 20: భూ భారతి చట్టంపై శనివారం మండలకేంద్రంలో తహసీల్దార్ రవి చంద్రరెడ్డి అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ సత్యశారద, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి చట్టంలోని 24 సెక్షన్లపై రైతులకు వివరించారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల మ్యుటేషన్, సాదాబైనామా క్రమబద్ధీకరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, పట్టాదారు పాసుపుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, గ్రామ రెవెన్యూ రికార్డులు వంటి అంశాలపై వివరించారు. లైసెన్స్‌డ్ సర్వే విధానం ద్వారా ప్రతి భూమికి మ్యాపింగ్ ఉంటుందని, సాదాబైనామాలో స్టాంపు డ్యూటీ చెల్లిస్తే క్రమబద్ధీరణకు అవకాశం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ మండలంలో 18 రెవెన్యూ గ్రామాలు ఉండగా, 24 912 ఎకరాలు సాగులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి సంగీత లక్ష్మి, ఏడీఏ దామోదర్‌రెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

నెక్కొండ, ఏప్రిల్ 19: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని సూరిపల్లి హైస్కూల్‌లో శనివారం పీఆర్టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, స్కూల్ అసిస్టెంటెంట్ గోపాల శోభన్‌బాబు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించేందుకు టీచర్లు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో పీజీహెచ్ఎం పరమేశ్వర్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు మాలోత్ ప్రతాప్ సింగ్, ప్రధాన కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ గఫార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాపోలు యాకయ్య, మాజీ ఎంఈవో గండు లింగయ్య, నర్సంపేట పీఆర్టీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాంబయ్య, శీలం మల్లయ్య పాల్గొన్నారు.

మామునూరు నాలుగో బెటాలియన్ సహకారం

విద్యార్థులకు అందజేసిన సరుకులు, బ్యాగులు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 19: ఆటోనగర్‌లోని లూయీస్ ఆదర్శ అంధుల పాఠశాలకు మామునూరు నాలుగో బెటాలియన్ కమాండెంట్ రామ్‌ప్రకాశ్ ఆదేశాల మేరకు నిత్యావసర వస్తువులు, స్కూల్ బ్యాగ్స్, పండ్లు శనివారం అందజేశారు. వార్షిక రిఫ్రెషర్ కోర్సులో భాగంగా సీ కంపెనీ అధికారులు, సిబ్బంది పాఠశాలను సందర్శించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్, ఆర్ఎస్సైలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, వరల్డ్ వైజ్ కన్జ్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో నేషనల్ వైఎస్ చైర్మన్, కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితారెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కంటెం లక్ష్మీనారాయణ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకురాలు కల్యాణి, మణికంఠ, సంతోష్, రాజు, దివ్య, శారద, ఉల్లాస్, కెమిస్ట్ రవి పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి రూ. 50,116 విరాళం

విరాళం అందజేస్తున్న పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి, ఏప్రిల్ 19: మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, చేరికల కమిటీ మండల చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం కాట్రపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌ల ఇలవేల్పు అయిన పెద్దమ్మతల్లి ఆలయ సమగ్రాభివృద్ధికి ఆయన రూ. 50,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, పూస మధు, భూక్యా సురేందర్ రాథోడ్‌నాయక్, తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, బోనగిరి ఎల్లయ్య, లేతాకుల మహేందర్‌రెడ్డి, గజవెల్లి ప్రసాద్, చిలువేరు సాయిగౌడ్, సంది దేవేందర్‌రెడ్డి, పెరటి యాదవరెడ్డి, కోల సంపత్, అశోక్, పిట్టల వెంకటయ్య, కత్తి సోమన్న, ముద్రబోయిన శ్రీనివాస్, కత్తి సత్తయ్య పాల్గొన్నారు. అలాగే, కాట్రపల్లిలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పిట్టల వెంకటయ్య, బూడిద రాజు, గంగారపు వెంకన్న కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా 50 కిలోల చొప్పున బియ్యం, నిత్యావసరాలు అందించారు.

ఆరో రోజుకు చేరిన నిరాహార దీక్ష

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 19: దేశాయిపేట లక్ష్మీ మెగా టౌన్‌షిప్‌లో డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలు శనివారం ఆరో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఇండ్లు సాధించే వరకూ పోరాటం చేస్తామని జర్నలిస్టులు స్పష్టం చేశారు. ప్రజా సంఘాల నాయకులు నిరాహార దీక్షలను సందర్శించి జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా పూడిక తీయాలి

వరంగల్, ఏప్రిల్ 19: గ్రేటర్ వరంగల్ పరిధిలో నాలాల పూడిక తీత పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ఇంజినీరింగ్ అధికారులతో ఆమె సమీక్షించారు. డివిజన్ల వారీగా ఇంజినీరింగ్ అధికారులు నాలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూడికతీత పనులకు ప్రతిపాదనలు చేయాలన్నారు. వడ్డేపల్లి, నయీంనగర్, భద్రకాళీ, శాకరాశికుంట నాలాలతోపాటు నగరంలోని 33 ప్రధాన నాలాలు, యూటీలు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీల్లో పూడిక తీయాలని ఆదేశించారు. సమీక్షలో ఈఈలు శ్రీనివాసరావు, రవికుమార్, సంతోష్‌బాబు, మాధవి, డీఈలు రాజ్‌కుమార్, రంగారావు, సారంగం, కార్తీక్‌రెడ్డి, ముజామిల్ పాల్గొన్నారు.

యాలాద్రికి గులాబీ కండువా కప్పుతున్న మనోజ్‌కుమార్

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

పర్వతగిరి, ఏప్రిల్ 19: ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, చింతనెక్కొండ మాజీ ఎంపీటీసీ దబ్బెట యాలాద్రి శనివారం బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చింతనెక్కొండ మాజీ